క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

భువనగిరిటౌన్ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి 3,4 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

హెల్త్ సబ్ సెంటర్ తనిఖీ

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి హెల్త్ సబ్ సెంటర్‌ను శుక్రవారం కలెక్టర్ హనుమంతరావు తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో మెడికల్ క్యాంపులు నిర్వాహించాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.

మోడల్ హౌస్ పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను శుక్రవారం హౌసింగ్ డీఈ శ్రీరాములు పరిశీలించారు. మోడల్ హౌస్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆలేరు నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా అందులో 2500 ఇండ్లు నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఈ రవిచంద్ర తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

రామన్నపేట : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ రాములు అన్నారు. మండలంలోని జనంపల్లి ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచనలు చేశారు.

బొమ్మలరామారం : విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో గల మోడల్ స్కూల్ లో శుక్రవారం ఆయన హాస్టల్ నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం స్టోర్ రూమ్‌ను, కిచెన్ పరిసరాలను తనిఖీ చేశారు.

మెరుగైన వైద్యం అందించాలి

మోటకొండూర్ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పలువురు సీపీఐ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, గణేష్, సుదగాని వెంకన్న, జివిలికపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలి

మోటకొండూర్ : మండలంలోని కాటేపల్లి - సికింద్రనగర్, మోటకొండూర్ పెద్ద వాగుపై బ్రిడ్జిలు నిర్మించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు కాటేపల్లి, మోటకొండూర్ వాగులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చిర్ర రవీందర్, అనంతుల పాండురంగారెడ్డి, పల్లా జితేందర్‌రెడ్డి, గాజుల బాలరాజుగౌడ్, అశోక్, భూమండ్ల సతీష్, పేరబోయిన నరేష్, శివశంకర్ ఉన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో..

ఆలేరురూరల్ : వాగుపై వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం కొలనుపాక ప్రధాన రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మిప్రసాద్‌రెడ్డి, గంగుల శ్రీనివాస్, జంగా స్వామి, గడ్డం నాగరాజు, మాసపేట రాజు, మామిడాల అంజయ్య, మావిడాల బాల మల్లేశం, ఆరే మల్లేశం, మామిడాల భానుచందర్, రాందాస్, నీలా మురళి, తేరాల శంకర్. క్రాంతి, ప్రవీణ్, భాస్కర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

డాక్టర్ రాంప్రసాద్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : ఇటీవల మృతిచెందిన పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ సికిలంమెట్ల రాంప్రసాద్ కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఎల్లంబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బడుగు జనార్ధన్, ధర్మాజీగూడెంకు చెందిన బ్లాక్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బత్తుల శ్రీహరి కుమారుడు బత్తుల శ్రవణ్‌కుమార్ ఇటీవల మృతి చెందారు. శుక్రవారం ఆయా గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు పబ్బు రాజుగౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, పిల్లలమర్రి శ్రీనివాస్,శేఖర్‌రెడ్డి,రాచకొండ భార్గవ్, రమేష్, ఊదరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



ఆత్మకూరు(ఎం) : పలకలపై తెలుగు అక్షరమాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్‌లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. పావని కోటేశ్వరి, సిబ్బంది యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, విజయ, లావణ్య, నాగరాణి, మోహరాజ్, నాగలక్ష్మి, గౌతమి, మౌనిక అశ్విని, ఉమ, స్వప్న, అఖిల పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని పవిత్రాత్మ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సవిత, సిస్టర్ అల్బీన, సిస్టర్ జెనిఫర్, సిస్టర్ సంగీత, ఉపాధ్యాయులు పాండు, ఉమాదేవి, రాధా, నాగలక్ష్మి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో తెలుగు అక్షర మాల ఆకారంలో కూర్చుని తెలుగు పై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్ర సుధాకర్, ఉపాధ్యాయులు శ్రీధర్, ఉషశ్రీ, మౌనిక, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామ్మూర్తి జ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖకవి గాయకుడు గడ్డం శ్రీను , ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం, తెలుగుశాఖ అధ్యక్షుడు తండు కృష్ణకౌండిన్య, వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్‌రావు, అధ్యాపకులు జె.చినబాబు, లక్ష్మీనీలిమ, జి.సునీత, అనిత, కిషన్, బ్రహ్మం, రవీందర్‌రావు, శ్రీను, బాలరాజు, శ్రీనివాస్, అమరేందర్, ఆంజనేయులు, నరేష్, రాధిక, రవి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

గిడుగు రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం

మోత్కూరు : తెలుగు భాషా అభివృద్ధికి గిడుగు వెంకటరామమూర్తి సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణంలోని హైస్కూల్ చౌరస్తా వద్ద గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ నాయకులు చాతరాశి వెంకన్న, మురళీ కృష్ణ, కూతాడి అంజయ్య, బోడ భాస్కర్, కోమటి జనార్దన్, రాఖేష్, ఎర్రవెల్లి మహేష్, దేవసరి స్వామి పాల్గొన్నారు.

'సురవరం' ఆశయ సాధనకు కృషి చేయాలి



యాదగిరిగుట్టలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట : సురవరం సుధాకర్ రెడ్డి ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోద శ్రీరాములు అన్నారు. సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి సంతాపంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల కోసం పార్లమెంట్‌లో సురవరం సుధాకర్‌రెడ్డి తన గళాన్ని వినిపించారన్నారు. 2004లో యూపీఏ ప్రభుత్వంలో కార్మిక స్టాండింగ్ కమిషన్ చైర్మన్‌గా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడంలో కీలకంగా వ్యవహారించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్లోం కృష్ణ, పేరబోయిన మహేందర్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఆరె పుష్ప, బంగారు, మల్లయ్య, మూనుకుంట్ల నర్సమ్మ, గోపగాని రాజు, నాయకులు పాకలపాటి రాజు, కంబాల వెంకటేష్, చందు నాయక్, లక్ష్మీ, శ్రీను, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై చొరవ చూపాలి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ శోభారాణి

చౌటుప్పల్ రూరల్: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జెడ్పీ సీఈఓ శోభారాణి సూచించారు. శుక్రవారం చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చెత్త సేకరణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, ఇంకుడు గుంతలు, ఉపాధిహామీ పనుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతి రోజూ చెత్త సేకరణ చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు తీసుకునేలా ప్రజలను చైతన్యం చేయాలని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఎల్లంబావి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీఓ ఉట్కూరి అంజిరెడ్డి, ఏపీఓ ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఇటీవల కురిసిన వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఇంద్రియల సమీపంలో వర్షాలతో నీట మునిగిన వరిపంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శివారెడ్డిగూడెం, దంతూర్ గ్రామాల మధ్యన చిన్నేరుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, ఉపాధ్యక్షుడు గూడూరు సర్వోత్తమరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పల్లెకాడి బస్వయ్య, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, కేసారం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ముద్దం హరీష్, గంగదేవి విజయ్, సీత లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వారాల మల్లారెడ్డి, మల్లయ్య, ఎర్ర లక్ష్మణ్, వినయ్‌చారి, పెద్దిరెడ్డి నర్సింహ, మురళి, శివ, మహేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాలువ పనులు పూర్తిచేయాలి

వలిగొండ : బునాదిగాని కాలు పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపీ మండల నాయకులతో కలిసి బునాదిగాని కాలువను ఆయన పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరందించే కాలువను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ˜ జగన్మోహన్ రెడ్డి, గూడూరు నరోత్తం రెడ్డి, సుదర్శన్, కందుల తానేష, మైసొల్ల రామ నర్సు, లోడే లింగస్వామి గౌడ్, గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, మహేష్,మండడి రంజిత్ రెడ్డి, బంధారపు లింగస్వామి, కర్రే రామకృష్ణ, నవీన్ రెడ్డి, సందీపు, మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ధర్నా



కలెక్టర్ రేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

భువనగిరిటౌన్ : పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ పాషా, గొరిగే సోములు ,జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ , తుర్కపల్లి సురేందర్, గడ్డం ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, రాదారపు మల్లేష్, బందెల బిక్షపతి ,వివిధ రంగాల, పరిశ్రమల నాయకులు జమ్ము రాజశేఖర్,కష్ణ ,చుక్కల కష్ణ , మంద యాదగిరి, కృష్ణ, రాము, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పొంగిన మూసీ



జూలూరు - రుద్రవెల్లి లోలెవల్ బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తున్న వరద

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లో కురిసిన వర్షానికి ఎగువ నుంచి వచ్చిన భారీ వరదతో శుక్రవారం తెల్లవారుజాము నుంచి మూసీకి వరద పోటెత్తింది. మండలంలోని జూలూరు, రుద్రవెల్లి గ్రామాల మధ్యన ఉన్న లోలెవల్ బ్రిడ్జి పైనుంచి వరద ఉధృతి కొనసాగడంతో పోచంపల్లి నుంచి బీబీనగర్‌కు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ మార్గంలో వాహనాలు, ప్రజలు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తు నిర్వరహించారు. ఇద్దరు వ్యక్తులు మూసీని దాటుతుండగా వరద ప్రవాహనికి బైక్ మూసీలో కొట్టుకుపోయింది. యువకులను స్థానికులు గమనించి వారిని సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. శివారెడ్డిగూడెం, దంతూర్ గ్రామాల మధ్యన ఉన్న చిన్నేరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. నారాయణగిరి సమీపంలో ఆకాశ్ మెటల్ ఇండస్ట్రీకి చెందిన ప్రహరిగోడ కూలిపోయింది. ఇంద్రియాల పరిధిలో పలువురి రైతులకు చెందిన వరిపొలాలు నీటమునిగాయి.

సంక్షిప్త సమాచారం

ఉచిత వైద్య శిబిరం

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని వావిళ్లపల్లి గ్రామంలో శుక్రవారం యశోద ఆస్పత్రి, సాయి మంచికంటి ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మంచికంటి వెంకటేశం, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ పలువురు గ్రామస్తులు శుక్రవారం ఎంఈఓ మన్నె అగ్గిరాములు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, మహేష్, సాయి, ఎ.విక్రమ్, ప్రశాంత్, కళ్యాణ్, సతీష్, వెంకటయ్య, సోమలక్ష్మి, యాదగిరి పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలి

ఆలేరు : పట్టణ కేంద్రంలో నెలకొన్న డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్ష,కార్యదర్శులు , నందగంగేష్, సుంకరి సృజన్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, ఎలుగల వెంకటేష్,పత్తి రాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్‌ను శుక్రవారం ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ నర్సింహ, లైన్‌మెన్ యాదగిరి, అసిస్టెంట్‌లైన్‌మెన్ బాబు పాల్గొన్నారు.

వాగులో జారిపడిన వ్యక్తికి గాయాలు

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొలుపాక గ్రామానికి చెందిన ధర్మ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం కొలనుపాక వాగు దాటుతుండగా కాలుజారి కిందపడిపోయాడు.స్థానికులు గుర్తించి అతడిని వాగు దాటించారు. తీవ్ర గాయాలవడంతో ఆస్పత్రికి తరలించారు.

నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట: భారతీయ కిసాన్ సంఘ్ యాదగిరిగుట్ట మండల నూతన కమిటీని శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సదినేని రవీందర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఏ.ఐలయ్య, ఉపాధ్యక్షులుగా భూమండ్ల మాణిక్యం, దండబోయిన నగేష్, కార్యదర్శిగా జోగిన కమలాకర్, సహకార్యదర్శిగా యమ మహేష్, కోశాధికారిగా మంగ మహేందర్‌లు ఎన్నికయ్యారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



ఆలేరు : క్రీడాకారులను సన్మానిస్తున్న ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు

వలిగొండ : విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీడీఓ జలంధర్ రెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, మో డల్ స్కూల్ ప్రిన్సిపల్ రయీా ఉన్నిసా బేగం పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

ఆలేరు: పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులు కటిక శ్రీనివాస్, మాదాస్ ఫిలిప్, వ్యాయామ ఉపాధ్యాయుడు మాదాస్ జోసెఫ్, అథ్లెటిక్ కోచ్ పూసలోజి కృష్ణ, జాతీయ కో-క్రీడాకారుడు పూల చంద్రకుమార్, హకీ కోచ్ మురళి, పీఈటీ యాట సందీప్‌లను క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్‌సభ్యులు కళ్యాణ్, లక్ష్మీకాంత్, తుంగ పాండు, మాధవ్, అనిల్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో శుక్రవారం నేషనల్ స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాదర్ ఎం.తానయ్య, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అమలాజ్యోతి జ్యోతి, ఉపాధ్యాయుడు దేవినేని కృష్ణారావు, పీఈటీలు ఎం.యాదయ్య, ఎండీ.చాంద్‌పాషా పాల్గొన్నారు. మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ స్పోర్ట్స్ డేను నిర్వహించారు. దాత, మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేషం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ప్రధానోపాధ్యాయులు గవ్వల రాములు అన్నారు.. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని మల్లాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ కుమార్, వెంకటకృష్ణ, భాస్కర్, సతీష్, శ్రీనివాస్, అరుణ, నాగమణి, కవిత, భానుప్రసాద్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కిరణ్, వెంకటేష్, గోపాల్, నరేష్, చందర్, గోవింద్, అరుణ, స్వరూప, స్వాతి, ఇందు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీపుజోషి, కృష్ణ పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో జాతీయ క్రీడా దినోత్సవం

బీబీనగర్: బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అహెంతం శాంతాసింగ్, డీన్ నితిన్ అశోక్‌జాన్, మెడికల్ సూపరిడెంట్ అభిషేక్ జగదీష్‌చంద్ర, వైద్యులు కల్యాణి, అపర్ణ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంఈఓ పి. ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, శ్రీలత, పీడీలు ఉపేందర్, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసులు, సత్యవతి, ఇమ్రాన్, కరుణాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 69వ ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్, నాతి మల్లేష్ గౌడ్, నాగరాజు, రజిత, ఉపాధ్యాయులు రాజగోపాల్, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతులు



భువనగిరి : పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అనాజీపురం, పెంచికల్‌పహాడ్, రామకృష్ణాపురం గ్రామాల్లో సీపీఎం పోరుబాట నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. చిన్నేరువాగుపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎదునూరి మల్లేశం, ఎల్లయ్య, వెంకటేష్, కృష్ణ, పోచయ్య పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల సెప్టిక్ ట్యాంక్‌ను పూడ్చివేసి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. పోరుబాటలో భాగంగా శుక్రవారం హౌసింగ్‌బోర్డులో డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, గంధ మల్లమాతయ్య, కల్లూరి నాగమణి, వల్దాస్ అంజయ్య, అండాలు, శ్యామల పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, కోట రాంచంద్రారెడ్డి, దుబ్బాక జగన్, గూడూరు అంజిరెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడురు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలపై తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు శ్రీనివాసాచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, పెద్దులు, నర్సిరెడ్డి, నర్సింహ, మంగమ్మ, నరిసింహ, లాలయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ దేశ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జహంగిర్, మాతయ్య, వెంకటేష్, పెంటయ్య, కమలమ్మ, కృష్ణ పాల్గొన్నారు.

మోత్కూరు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జ్యోతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, నాయకులు పైళ్ల యాదిరెడ్డి, దడిపల్లి ప్రభాకర్, యాదయ్య, కొంపల్లి ముత్తమ్మ, పి.రమేష్ పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలని..

మోటకొండూర్ : పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి ఆంజనేయులు, మహేందర్, బండ ప్రసాద్, సీహెచ్ రోహన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాలి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లిలో కబ్జాకు గురైన నాలుగు ఎకరాల నేత బజార్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ పోచంపల్లికి చెందిన పలువురు చేనేత నాయకులు శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రారావు, బీజేపీ ప్రతిపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు ఎన్నం శివకుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, బీజేపీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం, చంద్రశేఖర్, ఏలే భిక్షపతి, చింతకింది రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాల ధరించిన విద్యార్థులకు స్కూల్‌లోకి నో ఎంట్రీ

– పాఠశాల ఎదుట ఆందోళనకు దిగిన హిందూ సంఘాల నాయకులు

భువనగిరి : వినాయకుడి మాల వేసుకున్న విద్యార్థులను పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం తరగతి గదిలోకి అనుమతించకపోవడంతో శుక్రవారం పలు హిందూ సంఘాల నాయకులు శుక్రవారం పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. వినాయక మాల ధరించి వచ్చిన విద్యార్థులను అవమానపరిచిన పీఈటీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘటనపై పాఠశాల ప్రిన్సిపాల్ స్పందిస్తూ మాల ధరించి వచ్చిన విద్యార్థులు తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వివరించేందుకు మాత్రమే ఉపాధ్యాయులు ప్రయత్నం చేశారని మరో ఉద్దేశం కాదని చెప్పడంతో ఆందోళనను సద్దుమణిగింది. సమాచారం తెలుసుకున్న పట్టణ సీఐ రమేష్ అక్కడకు చేరుకుని బందోబస్తు నిర్వహించారు. ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి వెళ్లి జరిగిన సంఘట మీద ఆరా తీశారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

భూదాన్‌పోచంపల్లి: అక్రమంగా కబేలాకు తరలిస్తున్న పశువులను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆవల నానాజీ, రుత్తల రమేశ్, గోళ్ల వెంకటరమణ ఏపీలోని తుని నుంచి హైదరాబాద్‌లోని బహదూర్‌పుర కబేలాకు బొలెరో వాహనంలో 11 పశువులను భూదాన్‌పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి మీదుగా తరలిస్తున్నారు. ఈక్రమంలో శుక్రవారం తెల్లవారుజామున వాహనాలను తనిఖీ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వీటిని రాజాపేట మండలం చల్లూరులోని సహయోగ నందిశాల గోశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

• కుంకుమార్చనలు, అన్నదానాలు



భువనగిరి : గణపతి వద్ద నిర్వహించిన కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి : గణపతి వద్ద అన్నదానం చేస్తున్న టై అండ్ డై అసోసియేషన్ సభ్యులు